**విలేఖరులు కావలెను.**

తెలుగు జనశక్తి

సామాజిక స్పృహతో, అవినీతి అక్రమాలను వెలికితీసే ధైర్యం,
ప్రజాసమస్యలను నిర్భయంగా రాసే వారికి
తెలుగుజనశక్తి దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజక వర్గాల వారిగా ఆర్సి ఇన్‌చార్జిలు,
మండలాల వారిగా రిపోర్టర్‌లు కావలెను.

సెల్: 6302660543



# తెలుగు జనశక్తి

TELUGU JANASAKTHI | RNI NO: TEL TEL/2024/89275

| కామారెడ్డి | సంపుటి : 02 | సంచిక : 202 | శనివారం, జూలై 02, 2025 | పేజీలు : 8 | వెల : 4/- |
|---|---|---|---|---|---|
| KAMAREDDY | Volume : 02 | ISSUE-202 | Saturday Augest 02 2025 | PAGES : 8 | RS : 4/- |



తెలుగు జనశక్తి




'తెలుగు జనశక్తి' దినపత్రికలో
ప్రకటన కోసం సంప్రదించగలరు

6302660543


## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ,తెలుగు జనశక్తి** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...





## స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

- కానీ నేడు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న వింత పోకడలు
- నిబద్ధత కలిగిన జర్నలిస్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించాలి
- నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉంది
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక 10వ వార్షికోత్సవం

**హైదరాబాద్, తెలుగు జనశక్తి** స్వతంత్ర సంగ్రామ కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపి అంద రినీ ఒక వేదికపైకి తేవడంలో పత్రికలు అపారమైన కృషి చేశాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి ఇప్పుడు కొన్ని వింత పోకడలు పాత్రికేయ రంగానికి ప్రమాదకరంగా పరిణమిస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నవ తెలంగాణ దినపత్రిక 10 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసం గించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి స్ఫూర్తినిచ్చే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని, అలాంటి కోవలో నవ తెలంగాణ ఒకటని ఈ సందర్భంగా అభినందించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని పత్రికలు ప్రజల పక్షాన నిలబడి చైతన్యం చేయడంలో విశేష కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాయన్నారు ఆనాటి సాయుధ రైతాంగ పోరా టంతో పాటు బాల్య వివాహాలు, కులాల మధ్య అంతరాలు, జోగినీ వ్యవస్థ, వంటి సమాజంలోని అనేక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేశాయన్నారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించడంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడిచే పత్రికల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఇప్పుడు పాత్రికేయ రంగంలో కొన్ని వింత పోకడలు వచ్చాయని, తమ సంపాదనను కాపాడుకోవ డానికి, వారిని ప్రశ్నిస్తున్న వారి పట్ల అసహ్యకర భాషను ఉపయోగించి ప్రత్యర్థుల ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మీడియా సంస్థలు రావడం వల్ల జర్నలిస్టు అనే పదానికి అర్థం వెతుక్కోవలసిన దుస్థితి తలెత్తిందన్నారు. జర్నలిస్టు ముసుగులో రాజకీయ పార్టీల కోసం ముందుకొస్తున్న వారిపట్ల సమాజం నిశితంగా గమనించాలన్నారు. అలాంటి వారు వేరన్న విషయాన్ని అసలు సిసలైన మిగతా2లో...

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

### ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ,తెలుగు జనశక్తి** ఎన్నికల సం ఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సం ఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపిం చారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను మిగతా2లో...

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు



**న్యూఢిల్లీ,తెలుగు జనశక్తి** 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణ వ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభా గాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవా ర్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత



2లో



2లో

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా..?
- ఇదేమా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,తెలుగు జనశక్తి** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మిగతా2లో...

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం



2లో



2లో

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



2లో

జనశక్తి
TELUGU JANASAKTHI RNI NO: TEL TEL/2024/89275
శనివారం, ఆగస్టు 02, 2025

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేత కు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండే ళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసె ంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

**/హైదరాబాద్,ఆగస్ట్1:** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ-ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు- చేసిన ఈ కమిటీ- ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు

**వికారాబాద్,ఆగస్ట్1:** బీఆర్ఎస్ అధినా యకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శు క్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 01:** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు.

## స్వతంత్ర సంగ్రామ కాలంలో పత్రికలు కృషి గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

జర్నలిస్టులు ప్రజలకు తెలియజేయా ల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత కలిగిన జర్నలి స్టులు ఈ వింత పోకడలపై సదస్సులు నిర్వహించి నిజమైన జర్నలిస్టులు ఎవరన్నది నిర్వచనం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనల పట్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతున్న క్రమంలో జర్నలిస్టు కూడా అదే దారిలో వేగంగా పరుగెత్తుతున్నారని అన్నారు. నిజమైన జర్నలిస్టులకు, ఆ ముసుగులో వస్తున్న వారికి మధ్య ఒక లక్ష్మణ రేఖను గీయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పని జరక్కపోతే పత్రికలకే కాదు, దేశ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. జర్నలిస్టుల ముసుగు తొడుక్కుని విద్రోహ చర్యలకు పాల్పడిన సంగతి ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కొందరిని అరెస్టు చేసిన ఘటనల్లో వెలుగులోకి వచ్చాయన్నారు. సామాజిక స్థితిగతులను అర్థం చేసుకోవడం, సంక్షేమ పథకాల్లో లోటు పాట్లను సరిదిద్దుకోవడంతో పాటు పరిపాలనలో పట్టు సాధించాలంటే పత్రికల్లో విశ్లేషణాత్మక కథనాలు ఎంతో అవసరం అన్నారు. తప్పులు జరక్కుండా పరిపాలన అందించాలన్న ఉద్దేశంతో అలాంటి వాటిని నేనెప్పుడూ గమనిస్తూనే ఉంటానని అన్నారు. అబద్ధాల పునాదులపైన రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుంటే అది ఏదో ఒకరోజు కూలుతుందని విశ్వసించే వాడినని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, నవ తెలంగాణ సాహితీ సంస్థ ఇంచార్జి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్, పత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్ తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది.జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయ కుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కు మార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవా ర్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందం గా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్ ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్య మై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

### ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

### రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఆగస్టు 01:** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని



నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగు తుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

**నల్లగొండ,ఆగస్ట్1:** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శు క్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో



మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి ంది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు.

తెలుగు జనశక్తి
TELUGU JANASAKTHI RNI NO: TEL TEL/2024/89275
శనివారం, ఆగష్టు 02, 2025

# వికలాంగుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మధుచంద్ బత్తులరి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ (తెలుగు జనశక్తి ) (ఆగస్టు 01): భద్రాద్రి కొత్తగూడెం




జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలో గలపాత పాల్వంచలోని గడియకట్ట కు చెందిన అనుముల రామకృష్ణ అలియాస్ హుస్సేన్ నిన్న రాత్రి(గురు వారం రాత్రి) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం కాలనీ వాసుల ద్వార తెలుసుకున్న బి ఆర్ ఎస్ వి కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్ పాత పాల్వంచ బి. అర్. ఎస్ నాయకులతో కలిసి హుస్సేన్ అంత్యక్రియల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం మృతుని తల్లి గౌరమ్మకు అందించి, హుస్సేన్ కు ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో బి. అర్. ఎస్ నాయకులు ఏనుగుల శ్రీను,డాక్టర్ మస్తాన్,బత్తుల నాగరాజు,ధనుగురి రామకృష్ణ డి. అర్. కే కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ (తెలుగు జనశక్తి )ఆగస్టు 01 (కలెక్టరేట్): భద్రాద్రి కొత్తగూడెం : శుక్రవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారో త్సవాలు 2025 గోడపత్రికల ను జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం (తెలుగు జనశక్తి) ఆగస్టు 01



చర్ల మండలంలో:రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు ఈరోజు,01-08-2025 శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు తోట మల్ల గోపాలరావు అధ్యక్షతన జరిగిన,విద్రోహ దినం కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి,అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట మల్ల రమణ మూర్తి.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని, వెంటనే రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు,సీనియర్ జర్నలిస్ట్ దొడ్డ ప్రభుదాస్,మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి బోళ్ల వినోద్, నియోజకవర్గ నాయకులు తోటమల్ల,విజయరావు,రుంజా రాజా నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ చార్జ్ నిట్ట అబ్బులు,రుంజా సుమన్,నాయకులు కొంగూరు,సత్యనారాయణ,తోటమల్ల కృష్ణారావు,జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు,పాల్గొన్నారు...

# బీసీల రిజర్వేషన్ కొరకు కాంగ్రెస్ బిజెపిలు సమన్వయంతో ఉండా

**- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు**



(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్: తెలుగు జనశక్తి ఆగస్టు 1: శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో ని విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బిసి, జేఏసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ హక్కుల సాధన సమితి ,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు మరియు చట్టసభల్లో 50% సాధించేంతవరకు దేశంలోని మరియు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సమన్వయంతో ఉండాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ పట్ల రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణలోని అన్ని రాజకీయపక్షాలు జేఏసీగా ఏర్పాటు చేసుకొని సకల జనుల సమ్మె ద్వారా ప్రపంచానికి ఉద్యమ దాటిని చెవి చూపించి తెలంగాణ సాధించుకున్నామని ఆ సందర్భంలో కాంగ్రెస్ మరియు బిజెపి సమన్వయంతో పనిచేయడం ద్వారానే తెలంగాణ సిద్ధించిన విషయాన్ని అందరూ గమనంలో ఉంచుకోవాలని ఆయన గుర్తు చేశారు. బీసీలందరూ ఐక్యమైతే రాజ్యాధికారం సాధించుకోవడం అతి దగ్గరలోనే ఉన్న విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని ఇవాళ దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరిలు ఊదడమే మనం చేయాల్సిన పని అని, బీసీ రాజ్యాధికారం కోసం ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు, ఎస్టీలు, సిద్ధంగా ఉన్నారని నాయకులే తమలో తాము కలహించుకొని ఉద్యమాన్ని ఈనగాచి నక్కల పాలు చేస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య ,సరికొప్పుల నాగేశ్వరరావు, గుర్రం మార్కండేయ, కీత భద్రయ్య ,సులువ యాదగిరి ,ఆకారపు వెంకటేశ్వర్లు ,బాల వెంకటేశ్వర్లు, అంబటి నాగేశ్వరరావు ,చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్ ,ముత్యాల భాస్కర్ ,పర్వతం నాగేశ్వరరావు ,తమ్మిశెట్టి రాజేష్, గోపిశెట్టి సతీష్, బూడిగ చంద్రయ్య ,కొప్పు సోమేశ్వర్ ,సురోజ్ వెంకటేశ్వర్లు, లంకలపల్లి శంకరాచారి ,ఆవుల కోటి, కొప్పు రామకృష్ణ, కాలం సైదులు,గంగాపురం తులసి ,భువనగిరి నాగమ్మ, చిలక రాజు చంటి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు



హైద్రాబాద్ తెలుగు జనశక్తిఆగస్టు 1కూకట్పల్లి నియోజకవర్గం,టిపిసిసి ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని పౌర్ణిమచేత కేక్ కటింగ్ చేపించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, మధు, నరేష్, అశోక్ చారి,రఘుపతి,పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు వేడుకలు

**- విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 01 : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు వేడుకలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎంతో ఉత్సాహంగా, సందడిగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులతో కలిసి బర్తే కేకు కట్ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. పాఠశాల ఆవరణలో ఆనంద ఉల్లాసంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, ఇతర నేతలు పాల్గొని ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ను ఒకరినొకరు తినిపించుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా జరుపుకున్న ఈ వేడుక విద్యార్థులలో ఆనందం కలిగించింది. అనంతరం పాఠశాల విద్యార్థినిలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ఆహ్లాదకరంగా నిలిచింది. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల మధుర జ్ఞాపకాల్లో ఆయన బర్తే ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గంగారం (బోర్వెల్), ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు కోల రాములు, ధనావత్ విట్టల్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం.



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) ఆగష్టు 01: నాగిరెడ్డిపేట మండలంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెసిబి వెంకన్న, మహమ్మద్ రాష్ తాండూర్, కుతుబుద్దీన్, మోహన్ రావు ఫరూక్ బాయ్, కుతుబుద్దీన్, సంజీవులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరాసన తెలిపిన మాల సంఘం నాయకులు




తెలుగు జనశక్తి ఆగస్టు 01 కోటగిరి కోటగిరి మరియు పోతంగల్ ఉమ్మడి మండలాల మాల సంఘాల ఆధ్వర్యంలో కోటగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఎందుకంటే మాలలైనటువంటి వారికి 5% రిజర్వేషన్ ఇచ్చి 22వ రోస్టర్ పాయింట్ వల్ల తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలకు నాయకులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో గుణపాఠం మాలల ఓటు బ్యాంకు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఇకనుండి రాబోయే రోజుల్లో ఇలాంటి ధర్నాలు నిరసనలు పెద్ద ఎత్తున నిర్వహించబడతాయని చెప్పేసి కోటగిరి, పోతంగల్ ఉమ్మడి మండలాల నుండి దళిత సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్స్వాడ డివిజన్ అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న బాన్సువాడ డివిజన్ కార్యదర్శిలు బేగరి రాములు, పుప్పల సైదయ్య, మోరే జీవన్ కోటగిరి మండల అధ్యక్షులు దండు భూమేష్ ఉపాధ్యక్షులు పాల గంగారం, కాలే సాయిలు, మరియు బేగరి గంగాధర్, లక్ష్మణ్, విట్టల్,మారుతి, ఆవుల గంగారం, కిషన్, మొగులప్ప, వివిధ గ్రామాల మాల సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.వెంటనే రోస్టర్ పాయింట్ విధానాన్ని రద్దు చేయాలి డివిజన్ మండల మాల సంఘ నాయకులు డిమాండ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరాసన తెలిపిన మాల సంఘం నాయకులుఈరోజు కోటగిరి మరియు పోతంగల్ ఉమ్మడి మండలాల మాల సంఘాల ఆధ్వర్యంలో కోటగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఎందుకంటే మాలలైనటువంటి వారికి 5% రిజర్వేషన్ ఇచ్చి 22వ రోస్టర్ పాయింట్ వల్ల తీరని అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలకు నాయకులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో గుణపాఠం మాలల ఓటు బ్యాంకు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఇకనుండి రాబోయే రోజ

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి )జూలై 31: నాగిరెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి జన్మదినం సందర్భంగా శ్రీధర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువతో ఘనంగా సన్మానించారు మీ సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెసిబి వెంకన్న, మహమ్మద్ రాష్ తాండూర్, ఫరూక్ బాయ్, కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

# శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారికి ఘనంగా బోనాలు

**- జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 1

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మిక్కినేని మను చౌదరి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి కూడా పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు సాంప్రదాయ రీతిలో పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, ఆలయ మర్యాదలతో నిర్వహించారు.ఎస్సీ వెల్ఫేర్ అధికారి జి. వినోద్ కుమార్ మరియు జిల్లా టీజీఓ అధ్యక్షులు జి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ బోనాల వేడుకలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ. కురుమూర్తి కూడా పాల్గొన్నారు.లా ఆఫీసర్ ఆర్.ఎస్. చంద్రవతి, డిఆర్డిఏ సాంబశివరావు, జెడ్పీ సిఇఓ కాంతమ్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్ తో పాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు
జనశక్తి
TELUGU JANASAKTHI RNI NO: TEL TEL/2024/89275
శనివారం, ఆగష్టు 02, 2025

# పుట్టినరోజు సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**- ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**





**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 01 :** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గమంతటా శుభాకాంక్షలతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్వయంగా ముందుండి నిర్వహించారు. ఆసుపత్రిలో చేరిన పేషంట్లకు (రోగులకు) పండ్లు అందజేస్తూ వారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ… "ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే మదన్ మోహన్ యొక్క నిజమైన ఆశయం. ఆయన పుట్టిన రోజును సేవా కార్యక్రమాలతో జరపడం మా బాధ్యతగా భావిస్తున్నాం," అని తెలిపారు. ప్రజల మధ్యకు వెళ్లి మానవత్వంతో పండ్లు అందజేయడం సభికులందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గంగారం (బోర్వెల్), ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు కోల రాములు, ధనావత్ విట్టల్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ వివిధ అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయానికి అవసరమయ్యే యూరియా పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం (తెలుగు జనశక్తి) ఆగస్టు 01** దుమ్ముగూడెం లో నరసాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోడౌన్ లో యూరియా బస్తాలను పొందుపరిచి రైతులకు అందజేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఎమ్మెల్యే చేతుల మీదగా కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి గౌడన్లో ఉన్న యూరియా బస్తాలను సంబంధిత అధికారుల ద్వారా రైతులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పి యం తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో చెలిమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 1** సిరికొండ మండల కేంద్రంలో గల పి యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల%డ%కళాశాలలో చెలిమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖధికారి రాములు విశిష్ట అతిథి గా పెద్దవాల్గోట్ ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి మేడం పాల్గొనడం జరిగింది.దీనిలో భాగంగా చెలిమి యొక్క ఆవశ్యకత గురించి ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మేడం పిల్లలకు వివరించడం జరిగింది. ఈ మానవ సమాజంలో మనం ఒంటరి వారం కాదు మనలో ఉన్నటువంటి ప్రతి ఒక సమస్యకు సమాధానం కొరకు చెలిమి అనేది తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మండల విద్యాశాఖధికారి మాట్లాడుతూ పిల్లలందరూ తమ తోటి విద్యార్థులతో ఎప్పుడు చెలిమి తో ఉండాలని ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని సూచించారు.ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు మరియు ఒత్తిడి,వైఫల్యాలను నిర్వహించడం.జీవిత సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను సిద్ధం చేయడం చెలిమి యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి రాములు , ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి మేడంగారు,పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉప ప్రధానోపాధ్యాయురాలు తాళ్ల సౌమిత్రి మిగతా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే మదన్మోహన్ ధ్యేయం.



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి (తెలుగు జనశక్తి) ఆగస్టు 1** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహించిన అనంతరం కృష్ణాజివాడి, బ్రహ్మాజీ వాడి గ్రామాలలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ తెలిపారు. ఇంటి వద్దకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం పట్ల నిబద్ధత కలిగి మదన్మోహన్ సారథ్యంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించడం ఖాయమని నియోజకవర్గ ప్రజలందరూ ప్రజా మనోభావాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్న మదన్మోహన్ పాలనలో సంబరాలు.జరుపుకుంటున్నారని అన్నారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరెడ్డి నాయకులు భూషణం నారాయణరావు బందెల సంతోష్ పాల్గొన్నారు.

# రూప్లా తండాలో డ్రైనేజ్ కి భూమి పూజా



**నిజామాబాద్ జిల్లా సిరికొండం( తెలుగు జనశక్తి ) ఆగస్టు 1** సిరికొండ మండలం లోని జగదాంబ తండా గ్రామంలో రుప్లా తండా లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి మూడు లక్షల డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది.తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు భూమి పూజా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగదాంబ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్. జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రవి నాయక్..మండల యుత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జీవన్ నాయక్., గంగాధర్ నాయక్, నాజమ నాయక్, రాయలు, కాంగ్రెస్ నాయకులు మలోత్ గంగాధర్, కుర్దుల్ పెట్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రసాద్.. వర్జన్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు మోజీరామ్ నాయక్ ,కిషన్ నాయక్, బలరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలించినప్పుడు ప్రజా సమస్యలు గుర్తుకు రాలేదా

**- పదేళ్లు పరిపాలనలో ఈతవాగు హైలెట్ బ్రిడి**

**జ ఎందుకు నిర్మించలేదు**

**- కొండా చరణ్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం (తెలుగు జనశక్తి) ఆగస్టు 01** చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ మండల కార్యాలయంలో పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు గోదావరి పరివాహక ప్రాంత ప్రజల ఓట్లు అడిగే హక్కు ఇసుమంత కూడా లేదని అన్నారు ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ ఆ ప్రాంతంలోనీ ఏ సమస్యల పరిష్కారం చేయలేదని అన్నారు సమస్యల పరిష్కారం చేయకపోగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయని విమర్శించారు పదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రాలేదని మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి అధికారంలోకి వస్తే ఆ సమస్యలు పరిష్కరిస్తామని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు గారి పేరుతోటి ప్రకటన చేయడం యంతో హాస్యాస్పదంగా ఉందని అన్నారు ఎన్నికలు వస్తే తప్ప బిఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే డ్రామాలు ఇకపై బిఆర్ఎస్ నాయకత్వం బంధు చెయ్యాలని అన్నారు చర్ల మండల ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టటం ఎవ్వరికి సాధ్యం కాదని ప్రజలు అన్ని గమనిస్తారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే కోరేగడ్డ భూములు ముంచే కార్యక్రమనికి శ్రీకారం చుట్టబడిందని, దండుపేట నుంచి సీకత్తి గూడెం వరకు ఉన్న రోడ్డు ధ్వంసం అయ్యిందని అన్నారు ఫైర్ స్టేషన్ ఇవ్వలేదని డిగ్రీ కాలేజ్ ఇవ్వలేదని అంతేకాకుండా వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వంగా నిలిచిందని విమర్శించారు చర్ల మండలం లో ఏ సమస్య పరిష్కరించకుండా సంక్షేమ పథకాల ను ఎరగా చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ ప్రభుత్వం వెలగబెట్టినప్పుడు కాలం వెళ్ళబుచ్చారని మళ్లీ ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని ఈ డ్రామాలను తక్షణమే బంద్ చేయాలని హెచ్చరించారు స్థానిక ప్రాంత ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఎస్పీకి అధికారం ఇవ్వాలని తద్వారా సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ చర్ల మండలం ఉపాఅధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, మండల కార్యదర్శి సామల ప్రవీణ్ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ మండల ఈసీ మెంబర్ కొండ కౌశిక్ మండల ఈసీ మెంబర్ పంబి మొగలపల్లి సెక్టార్ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఫోర్త్ సెంటర్లో ఫ్రీ స్కూల్ అవేర్నెస్ కార్యక్రమం



**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈవో ఫరీద్..** (సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్: తెలుగు జనశక్తి ఆగస్టు 1: మేళ్లచెరువు మండల కేంద్రంలోని అంగన్వాడీ 4వ సెంటర్లో 1వ తారీకు నుండి 7వ తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్రీ స్కూల్ అవేర్నెస్ కార్యక్రమం చేయడం జరిగింది. ఫ్రీ స్కూల్ అవేర్నెస్ కార్యక్రమం అంటే పాఠశాలల గురించి ఉచితంగా అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం. ఈ కార్యక్రమాలు సాధారణంగా పిల్లలను పాఠశాలకు పంపడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఉచిత విద్య ,పుస్తకాలు మరియు ఇతర సహాయాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడ్డాయి. ఫ్రీ స్కూల్ అవేర్నెస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలను పాఠశాలకు పంపమని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమాలు పిల్లల విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు వారి భవిష్యత్తుపై దాని ప్రభావాన్ని గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తాయి. ప్రభుత్వాలు ఉచిత విద్యను అందిస్తాయి కానీ చాలామంది తల్లిదండ్రులకు దాని గురించి తెలియదు. అవగాహన కార్యక్రమాలు అనేవి ఈ సమాచారాన్ని తెలియజేయడానికి సహాయపడతాయి. ఈ కార్యక్రమాలు పిల్లలు పాఠశాల నుండి మధ్యలో ఆపివేయకుండా నిరోధించడానికి సహాయపడతాయి. విద్య అనేది సామాజిక అభివృద్ధికి ఒక ముఖ్యమైన సాధనం. ఈ కార్యక్రమాల ద్వారా పిల్లలు మంచి విద్యను పొంది సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి అవకాశం కలుగుతుంది. పాఠశాలలో మరియు ,కమ్యూనిటీ సెంటర్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే ప్రదర్శనలు, నాటికలు మరియు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. ఇందులో భాగంగానే అంగన్వాడి సెంటర్ ఫోర్త్ లో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో ఫరీద్ ,సురేష్, అంగన్వాడీ టీచర్ ప్రియాంక, ఆశా వర్కర్ ఉదయ ,ఇంకా తల్లులు, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు, పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి: జిల్లా కలెక్టర్

**- ప్రకృతి సమతుల్యత కోసం మొక్కలు నాటాలని పిలుపు**





**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 1** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఉత్తమమైన విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం శామీర్పేటలోని మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, జీవితంలో ఎలాంటి అవరోధాలు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగాలన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్, డా. అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.అనంతరం, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్లోబల్ వార్మింగ్ నుంచి మానవాళిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి, ప్రకృతి సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజినీకాంత్, శామీర్పేట తహశీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ ఈఈ కన్నేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రూపా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 01 :** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా ఎల్లారెడ్డి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులందరు కలిసి ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధమైందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ అధ్యక్షులు కంచం సిద్ధు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశమొల్ల, మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, బాగేష్, మైపాల్, ఉండపల్లి రవి, కైలాష్ రాజేందర్, అనిల్, సల్మాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి





**కామారెడ్డి జిల్లా బాన్సువాడ తెలుగు జనశక్తి ఆగస్టు 1** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.దీంతో బాలుడి కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండల శాంతాపూర్ గ్రామానికి చెందిన భానుప్రసాద్కు (16) మంగళవారం రాత్రి జ్వరం రావడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.అయితే ఆస్పత్రిలో పరిస్థితి విషమించినప్పటికీ పట్టించుకోలేదని..ఉదయం నిజామాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారని బాధితులు తెలిపారు.దీంతో బాలుడిని వెంటనే నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.దీంతో బాలుడి మృతదేహాన్ని బాన్సువాడకు తీసుకెళ్లి ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. సీఐ అశోక్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సముదాయించారు

జనశక్తి
TELUGU JANASAKTHI RNI NO: TEL TEL/2024/89275



# మారుతి గార్డెన్‌లో పైపులైను లీకేజీని

## పరిశీలించిన జలమండలి అధికారులు

**- సమస్య పరిష్కారానికి త్వరిత చర్యలు తీసుకుంటామని హామీ**



**మేడ్చల్ జిల్లా నాగారం తెలుగు జనశక్తి ఆగస్టు 1**మారుతి గార్డెన్ మెయిన్ రోడ్డులో ఉన్న మంచినీటి పైపులైను లీకేజీ సమస్యపై నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, జె.ఇ. హరీష్‌లతో మాట్లాడారు. ఆయన విజ్ఞప్తి మేరకు అధికారులు వెంటనే స్పందించి, స్థానికులతో కలిసి లీకేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, జె.ఇ. హరీష్ మాట్లాడుతూ, పైపు లీకేజీని అతి త్వరలో సరిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్రెడ్డి, మాజీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులుమొసలి శ్రీనివాస్ రెడ్డి, సకినాల ప్రశాంత్ నాయుడు, గున్నాల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# అధికారుల స్పందన లేని తీరు బాధాకరం

**- అడిషనల్ కలెక్టర్ ఫోన్ అందుబాటులో లేదు - పాలకుర్తి శేషగిరిరావు**



**మేడిపల్లి మండలం,(తెలుగు జనశక్తి) ఆగస్టు 01:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అధికారి ఫోన్‌కు సామాన్యులు కాల్ చేస్తే స్పందించకపోవడంపై బీజేపీ నేత పాలకుర్తి శేషగిరిరావు ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ఫోన్‌కు ఫోన్ చేసినా స్పందించలేదని ఆరోపించారు."సామాన్య ప్రజలు మున్సిపల్ సమస్యలు, భూకబ్జాల విషయాలు చెప్పేందుకు అధికారిని సంప్రదిస్తే కనీసం స్పందన లేకపోతే ఎలా?" అని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులైన తాము స్పందన లేనంటూ కలెక్టర్‌కి స్వయంగా తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇలాంటి వ్యవహార శైలితో ప్రజలకు న్యాయం జరగడం ఎలా సాధ్యం అవుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉందని శేషగిరిరావు వ్యాఖ్యానించారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ

## వహించాలి: రాచకొండ సీపీ సుధీర్ బాబు

**- రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్**






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 1**రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. ఇందుకోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.శుక్రవారం అంబర్‌పేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎల్‌బీనగర్, మహేశ్వరం జోన్‌ల సిబ్బంది కోసం రెండో విడత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మే నెలలో మల్కాజిగిరి జోన్ సిబ్బందికి నిర్వహించిన క్యాంపు విజయవంతమైందని, అదే విధంగా ఈ క్యాంపు కూడా సిబ్బంది ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ క్యాంపులో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, మెడికవర్, డా. ఐ అగర్వాల్, సౌజన్య డెంటల్ వైద్యులు పాల్గొన్నారు. డా. కల్పన క్యాన్సర్ గురించి, డాక్టర్ సురేశ్ రెడ్డి గుండె సమస్యల గురించి అవగాహన కల్పించారు. మహిళా సిబ్బందికి క్యాన్సర్ రాకుండా ముందస్తుగా పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ఉషారాణి (విమెన్ సేఫ్టీ), డీసీపీ శ్రీనివాసులు (ట్రాఫిక్), డీసీపీ శ్యామ్‌సుందర్ (సీఆర్ హెడ్‌క్వార్టర్), రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ కో-ఆర్డినేటర్ సావిత్రి, డాక్టర్లు సరిత, అచ్యుతరావు, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు డిమాండ్.**



**కామారెడ్డి జిల్లా/ మద్నూర్/ జుక్కల్ఆర్సీ ( తెలుగు జనశక్తి) ఆగస్టు 1** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు. జిల్లా నాయకులు. సురేష్ గొండ పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని. మరి ముఖ్యంగా. 9 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు. ఐదు నెలల పెండింగ్ వేతనాలు. కూరగాయల, కిరాణా బిల్లులు. లేక కార్మికులు. కిరాణా షాప్ యజమాన్యం దగ్గర ఉద్దెర సామాన్ల కొరకు. తమ దగ్గర ఉన్న. బంగారము. పుస్తెలతాడులు. కొన్నిచోట్ల తాకట్టు పెట్టి వడ్డీ కింద కిరాణా సామాన్లు తెచ్చి. తమ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు మంచి భోజనాలు అందిస్తూ సేవలు చేస్తున్న వీరికి నెలల తరబడి. బిల్లులు ఇవ్వక వేతనాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ఈ రెండు మూడు రోజుల్లో బిల్లులు రాకుంటే. హైదరాబాద్ లోని. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు. ఆగస్టు ఆరు తేదీనాడు ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిఐటియు. జిల్లా నాయకులు. సురేష్ గొండ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం. జిల్లా కార్యదర్శి. సరస్వతి. మద్నూర్ మండల అధ్యక్షురాలు. సావిత్రి. డోంగ్లి మండల అధ్యక్షురాలు. వచల బాయ్. మండల కార్యదర్శి. ఫర్జానా. ఉపాధ్యక్షురాలు. లాలాబాయి. సహాయ కార్యదర్శి. మొగులవ. కార్మికులు. రేఖ భాయ్. సారు భాయ్. ద్రౌపత భాయ్. మద్నూర్ మండలంలోని. మరియు. డోంగ్లి. మండలంలోని. వివిధ. పాఠశాలల. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపూరి కాలనీలో ఇంద్రమ్మ ఇళ్ల భూమిపూజ లో తుంగతుర్తి రవి



**మేడిపల్లి మండలం (తెలుగు జనశక్తి న్యూస్) ఆగస్టు 01** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహణఅర్హులెవరైనా దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చిన తుంగతుర్తి రవిపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి వద్ద ఈరోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇంకా ఇల్లు లేని అర్హులెవరైనా మిగిలి ఉంటే, వారు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేయాలి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హునికి అందాలన్నదే మా సంకల్పం. ఈ ఇళ్ల ద్వారా పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రేఖ , విష్ణుపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అమర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

**- ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఖాళీ స్థలాల గుర్తింపునకు ఆదేశం**






**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలుగు జనశక్తి ఆగస్టు 1**వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, వర్షాకాల వ్యాధుల నివారణ, ఇతర అంశాలపై శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు.ముఖ్య సూచనలు: శాశ్వత భవనాలు: అద్దె భవనాల్లో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 15వ ఆర్థిక కమిషన్ నిధులతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వ్యాధుల నివారణ: మురుగునీరు నిల్వ ఉండకుండా, దోమల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలకుండా క్రమం తప్పకుండా ఫీవర్ సర్వేలు నిర్వహించి, ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు చేయాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాలు: జిల్లాలో కొత్తగా ప్రారంభమైన పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎరువుల పంపిణీ: సబ్సిడీపై రైతులకు ఇచ్చే ఎరువులు పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా చూడటానికి మండలం స్థాయి అధికారులు వారానికోసారి ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ పథకాలు: నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద 60 ఏళ్ల లోపు మృతి చెందిన అర్హులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. వనమహోత్సవం: వనమహోత్సవం ద్వారా మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయడా నికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు రేషన్ కార్డులు, భూ సమస్యలు: రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన భూ-భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.
లి పక్కా ఇళ్లు: మురికివాడల్లో (స్లమ్స్) చిన్న చిన్న ఇళ్లలో నివసించే వారికి జి3, జి4 అంతస్తుల పక్కా ఇళ్లు నిర్మించడానికి స్థలాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్వో హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్‌ప్రకాష్, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ పరిధిలో

# అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆగ్రహం

**- అనుమతులకు మించి జరుగుతున్న నిర్మాణాలు**

**టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర విమర్శలు**





**మేడ్చల్ జిల్లా నాగారం తెలుగు జనశక్తి ఆగస్టు 1**
నాగారం మున్సిపాలిటీ పరిధిలో అనుమతులకు మించి కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీకి చెందిన పలు వార్డుల్లో, ప్రధాన రహదారి పక్కనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతుండడం అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోందని వారు ఆరోపిస్తున్నారు."టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రతినిత్యం వార్డులలో తిరుగుతూనే ఉంటారు. అయినా వారికి ఈ అదనపు నిర్మాణాలు కనిపించలేదా? లేక కావాలనే పట్టించుకోవడం లేదా?" అని స్థానికులు నిలదీస్తున్నారు. కొందరు మరింత స్పష్టంగా మాట్లాడుతూ, "ఇలా అధికంగా కట్టడాలు పెడితే ప్రభుత్వ నిబంధనలు ఏ విధంగా అమలవుతున్నాయన్న అనుమానం వస్తోంది. అధికారులు ఇలాంటి కట్టడాలను చూస్తూ కూడా కనుగొనలేదంటే, ఏదైనా కుమ్మక్కు ఉందా?" అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి అనుమతులకు మించి కట్టడాలను వెంటనే నిలిపివేసి, సంబంధిత నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోపణలు, విజ్ఞప్తులపై మున్సిపాలిటీ స్పందన ఏంటన్నది ఆసక్తికరంగా మారింది.

# మండలంలోని పలు గ్రామాలలో నూతన రేషన్ కార్డులు పంపిణ

**- పదేళ్ల తర్వాత తెలంగాణలో పండగ.**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు.**



**(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్: తెలుగు జనశక్తి ఆగస్టు 1:** పాలకీడు మండలంలోని జానపాడు, బొత్తల పాలెం ,అలింగాపురం, రాఘవాపురం, గుండ్లపాడు, గ్రామాలలో శుక్రవారం నూతనంగా రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులకు తాసిల్దార్ కమలాకర్ ,మండల పార్టీ అధ్యక్షులు ఎన్ .వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ బుక్యా.గోపాల్, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మార్కెట్ డైరెక్టర్ అందే రామకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన లో భాగంగా గ్రామసభలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని ,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డుగా అనేక ప్రభుత్వ పథకాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. లబ్ధిదారులు, ప్రజలు , కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని హర్షం వ్యక్తం చేశారు. జానపాడు లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు , కూరపాటి శ్రీనివాసరావు, జ్యోతి, ఉమా పాల్గొన్నారు .మరియు గ్రామ ప్రజలు, మండల నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాన్సువాడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

**- నూతన పెన్షన్ పెంచాలని**

**- ఆగస్టు 13న చలో హైదరాబాద్**



**కామారెడ్డి జిల్లా బాన్సువాడ తెలుగు జనశక్తి ఆగస్టు 1**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో ప్రెస్ మీట్ పెట్టడం.రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి నూతన పింఛన్ లను మంజూరు చేయాలి సుజాత సూర్యవంశి విహెచ్పిఎస్ జాతీయఅధ్యక్షురాలుమాట్లాడుతూ ఆగస్టు 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించబోయే చలో హైదరాబాద్ మహాగర్జన సభను వికలాంగులు, చేయూత పింఛన్దారులందరూ విజయవంతం చేయాలని కోరారు ఈనెల 5వ తేదిన కామారెడ్డి జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారు . మహా గర్జన సన్నాక సదస్సు లక్ష్మి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గం,,లకు కలదు .ఈ సదస్సు ను విజయవంతం చేయాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 రూపాయలుపెంచాలి, కండరాల క్షీణతవారికి 15000 రూపాయలు ఇవ్వాలని తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తున్నాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ వళ్ళ పింఛన్లు పెంచడం చేతకాకపోతే నీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న0.కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోటానికి పద్మ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను సభకు, ప్రతి గ్రామం నుండి తరలిరావాలని చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప,ప్రధాన కార్యదర్శి సలీం, పోషెటీ ,వికలాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.

తెలుగు జనశక్తి
TELUGU JANASAKTHI RNI NO: TEL TEL/2024/89275
శనివారం, ఆగస్టు 02, 2025

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎల్లారెడ్డి ఆర్ డి ఓ



**కామారెడ్డి జిల్లా గాంధారి తెలుగు జనశక్తి ఆగస్టు 1** గాంధారి మండలంలోని పలు గ్రామలలో ఎల్లారెడ్డి ఆర్ డిఓ పార్థసింహారెడ్డి శుక్రవారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా గాండీవేట్ తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనితీరును పర్యవేక్షించడం జరిగింది. గండివేట్ తాండ గ్రామంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అటుపై హేమ్లా నాయక్ తండాలో ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించారు. అనంతరం మదుగుతాండాలో ఇందిరమ్మ ఇండ్ల పనులను పర్యవేక్షించారు. మదుగుతాండ ప్రైమరీ స్కూల్ నందు అటవీ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హిమచందన పంచాయతీ కార్యదర్శులు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే మదన్మోహన్ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

?



**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్సి (తెలుగు జనశక్తి ) ఆగస్టు1:** నాగిరెడ్డిపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ పుట్టినరోజు వేడుక లింగంపేట లో ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డిపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫరూక్ బాయ్, కుతుబుద్దీన్, మహమ్మద్ రాష్ తాందూర్, కుతబుద్దీన్, ప్రభాకర్ రవి పాల్గొన్నారు.?

## ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకలు. కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా గాంధారి తెలుగు ఆగస్టు 1**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీ యందు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు ప్లేటు, గ్లాసు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తూర్పు రాజు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతి సెక్రటరీ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లక్ష్మణ్, లైన్ రమేష్, కామెలి బాలరాజ్, సంగని బాబా, అహ్మద్,మహిళ నాయకులు శోభ,వసుంధర లు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఏసిడిపిఓ విజయలక్ష్మి**



**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఆగస్టు 01 (తెలుగు జనశక్తి )**అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి కోరారు. ఈనెల 1 నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు భాగంగా శుక్రవారం మండలంలోని మడిపల్లి, ఖానాపురం, గుర్తురు, సోమారం, జీకే తండా, పెద్ద మంగ్య తండాలతో పలు గ్రామ పంచాయతీల పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలను ఆయా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే మురుపాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లిపాలు సజీవ పౌష్టిక ఆహారంగా పరిగణించబడతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూర పాలు గుడ్లు మాంసం ఎక్కువ తీసుకోవాలని దీనివల్ల తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె గౌసియా, అంగన్వాడి టీచర్లు సోమ విజయ, ఎం. పద్మ, రజిత,అరుణమ్మ, ఉదయశ్రీ,సుజాత, శాంతి, టి.సరస్వతి, బి. వసంత, సంధ్యారాణి, రమాదేవి, మహేశ్వరి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల టీచర్ అశోక్ రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు



**రాజన్నజిల్లా/బోయినిపల్లి(తెలుగు జనశక్తి)ఆగస్ట్ 01:** బోయినిపల్లి మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసిన ఇంగ్లిష్ టీచర్ ఎడవెల్లి అశోకరెడ్డి పదవి విరమణ సందర్భంగా ఉపాధ్యాయబృందం-విద్యార్థులు ఘనంగా సన్మానం చేసారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోను భూమయ్య మాట్లాడుతూ అశోక్ రెడ్డి వృత్తి నిబద్దత ఎందరికో ఆదర్శం, ఆయన బోధన విధానం సమయపాలన పాఠశాల పట్ల అంకితభావం చాలా అభినందనియం తన నడవడిక ఎందరికో మార్గం అని తెలిపారు, మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అశోక్ రెడ్డి ఆంగ్లపరి జ్ఞాన సేవలు అద్భుతమని తను శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యంతో ఉండాలని అన్నారు, కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్, మండల తహసీల్దార్ నారాయణరెడ్డి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, ఉషారాణి,ప్రధానోపాధ్యాయులు జలందర్, నరోత్తమరెడ్డి,కనుకయ్య,శ్రీధర్ సీఆర్పీలు శ్రీనివాస్,తిరుపతి,మమత మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ విద్యార్థులు తను 30సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో తనతో పని చేసిన వారందరు,బందు మిత్రులు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**మహబూబాద్ జిల్లా తొర్రూరు ఆగస్టు 01 (తెలుగు జనశక్తి ):**మండలంలోని మాటేడు గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్ సహకారంతో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు, క్యాన్సర్లు వస్తున్నాయని జాగ్రత్త పడాలన్నారు. ఆరోగ్యాన్ని అప్పుడప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సుమారు 15 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సరిత, డాక్టర్ భార్గవి, సుభాష్, క్రిష్ణ వేణి, రాజేష్, పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ గా గ్రేస్ బాయ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నార్సింగి (తెలుగు జనశక్తి) ఆగస్టు 01** నార్సింగి మండల నూతన తహశీల్దార్ గా గ్రేస్ బాయ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ కరీం గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న గ్రేస్ బాయ్ ను ఇక్కడకు తహశీల్దార్ గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ గ్రేస్ బాయ్ మీడియా తో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన పరిధిలోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ, కుల, ఆదాయ ధృవీకరణ మొదలగు సేవలను అర్హులకు అందిస్తానని అన్నారు. మండల ప్రజలకు భూ సమస్యలు ఉంటే భూ భారతీ చట్టం ప్రకారం తమ పరిధిలో ఉంటే వెంటనే, లేదా పై అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని, ప్రజలు తనను నేరుగా తన కార్యాలయంలో తమ సమస్యలను తెలుపాలని చెప్పారు. మండల అభివృధి కోసం ప్రజలు, నాయకులు సహకారం అందించాలనిగ్రేస్బాయ్విజ్ఞప్తి .

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు







**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆగస్టు 01 (తెలుగు జనశక్తి ) :**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవము, ప్రపంచ ఆటో డ్రైవర్ ల దినోత్సవాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రోహిత్ పిల్లల హాస్పిటల్ లో డాక్టర్ రాజేందర్ రెడ్డి,డాక్టర్ కిరణ్ కుమార్ లతో కలిసి పండ్లు, స్నాక్స్ లను అందజేశారు. ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్, ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా ఆటో డ్రైవర్లను సన్మానం చేసి , టీ షర్ట్స్ అందజేశారు. చింతలపల్లి రోడ్డులో షుగర్ టెస్టులను నిర్వహించి పండ్లను అందించేశారు.ఈ కార్యక్రమంలలో లయన్ పిడిజి డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి,డాక్టర్ పి.కిరణ్ కుమార్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ , క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్,ఆటో కార్మికులు, బాలింతలు ,తదితరులు పాల్గొన్నారు.

## పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 1** తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్స్ మంజూరు చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ అన్న కు మన కార్పొరేషన్ చైర్మన్ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకలు చేయడం జరిగింది.

## సిమెంట్ ఇండస్ట్రీల వారి సౌజన్యంతో ఎన్ఎస్పీ కాలువ మరమత్తులు



**(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్: తెలుగు జనశక్తి ఆగస్టు 1:** మేల్లచెరువు మండలంలోని గుండ్లపల్లి కాలువ పరిస్థితి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది .దీనివల్ల చివరి భూముల వరకు నీరు అందక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులు చూడలేక సహాయం చేయడానికి మహా సిమెంట్ వారు ముందుకు వచ్చారు. వారు తమ ఇండస్ట్రీ కి సంబంధించిన రెండు జెసిబిలను పంపించి కాలువ కట్టల పైన మరియు కాలువలో ఉన్న చెట్లను తీసివేసి పేరుకుపోయిన మట్టిని పూడిక తీసి కాలువను బాగు చేశారు. నీటిపారుదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు సహాయం చేశారు. గతంలో కూడా మహా సిమెంట్ వారు గుండ్లపల్లి కాలువ విషయంలో పనులు చేసిన దాఖలాలు చాలా ఉన్నాయి. మునుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎప్పుడు చేస్తామని వారన్నారు.

## బాల్య మిత్రుడి జన్మదినం సందర్భంగా బీపీ మిషన్ వితరణ.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం (తెలుగు జనశక్తి) ఆగస్టు 01** చర్ల మండలం: బాల్య మిత్రుడు సిద్ధి రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మిత్రులు లక్ష్మీనరసింహ రెడ్డి విజయ్ అరుణ్ బాబు లు గవర్నమెంట్ హాస్పటల్ కు బీపీ మిషన్ ను వితరణ గా అందజేశారు. గత నెల రోజులుగా హాస్పటల్ నందు బీపీ మిషన్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు డాక్టర్లు పట్టించుకోలేని పరిస్థితిగా ఏర్పడింది అది, తెలుసుకొని మిత్రుడి జన్మదిన సందర్భంగా రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బీపీ మిషన్ ను వితరణ గా అందించడం జరిగిందని మిత్రుడు లక్ష్మీ నరసింహ రెడ్డి తెలిపారు. యువత పుట్టినరోజు పెళ్లి రోజు అంటూ వృధా ఖర్చు చేయకుండా సమాజ సేవకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి వర్ధన్ డాక్టర్ పెద్దాడ గీతానంద పార్వతి కాంత్ సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలిపాటి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## దమ్మాయిగూడ కమిషనర్తో మాజీ కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్ భేటీ

**- కాలనీ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి**



**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ తెలుగు జనశక్తి ఆగస్టు 1** దమ్మాయిగూడ స్థానిక మాజీ 5వ వార్డ్ కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీలోని ప్రధాన సమస్యలైన మంచినీరు, కాలనీ శుభ్రత గురించి కమిషనర్కు వివరించారు.సమస్యలను సావధానంగా విన్న కమిషనర్ వెంకట్ రెడ్డి, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీనికి కాలనీ వాసులు కమిషనర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కొత్త భాస్కర్ గౌడ్, కాలనీ మాజీ అధ్యక్షులు ఎం.కె. పెంటాజీ, కాలనీవాసి వరగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా, ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం.



**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 01 :** ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రవి ఇటీవలే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం సిద్ధు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు ప్రకాష్, ఎం వై ఎఫ్ అధ్యక్షులు భాగేష్, హైమద్, మహిపాల్, కైలాష్, రాజేందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వాజిద్ నగర్ లో ఘనంగా వనమోత్సవం కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా బాన్సువాడ తెలుగు జనశక్తి ఆగస్టు 1** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని వాజిద్ నగర్ గ్రామంలో ఘనంగా వనమోచ కార్యక్రమం గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు ఎక్స్చేంజ్ శాఖ సిఐ సత్యనారాయణ ఎస్సై నగేష్ ఈత మొక్కల నాటకం జరిగింది ఈ కార్యక్రమంలో వాజిత్ నగర్ గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి బండ కింది సాయిలు కాల్వకడి సాయిలు తోటరాములు గౌడ సంఘ సభ్యులు గంగా గౌడ్ శంకర్ గౌడ్ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రజలవద్దకు కాంగ్రెస్ ప్రజచైతన్యం అభివృద్ధికి నాంది



**కూకట్పల్లి తెలుగు జనశక్తిఆగస్టు 1**కూకట్పల్లి నియోజకవర్గం,టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తలపెట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్, ప్రజలవద్దకు కాంగ్రెస్, ప్రజాచైతన్యం అభివృద్ధికి నాంది..జనహిత పాదయాత్ర రెండవ రోజు అందోల్ నియోజకవర్గంలో మంత్రివర్యులు దామోదర రాజానర్సింహా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 10 నుంచి ఏపీ సచివాలయంలో నో ప్లాస్టిక్ బాటిల్స్




**అమరావతి:** : ప్లాస్టిక్ అనేది మానవాళి జీవితంలో భాగమైంది అనడంలో అతిశయోక్తి లేదు. అయితే ఈ ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న జనాలు ప్లాస్టిక్ వాడటం మాత్రం మానడం లేదు. దానికి కారణం మనం ప్లాస్టిక్‌కు అలవాటు పడిపోవడమే. అయితే.. ఈ ప్లాస్టిక్ నిషేధంపై ఏపీ ప్రభుత్వం తనదైన రీతిలో కొత్త కార్యచరణ మొదలుపెట్టింది. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న తీరులో ప్లాస్టిక్ నిషేధాన్ని ఏపీ సచివాలయం నుంచి ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ఆగస్ట్ 10 నుంచి ప్లాస్టిక్ బాటిళ్ల నిషేధాన్ని విధించింది. ఒక్కో స్టీల్ వాటర్ బాటిల్ సచివాలయంలోని ఉద్యోగులందరికి ఇస్తామని ప్రకటించింది. అన్ని శాఖలకు రీ యూజబుల్ బాటిళ్లు అందిస్తామని తెలిపింది. సచివాలయానికి ఎవరు కూడా బయట నుంచి వాటర్ బాటిళ్లు తేకూడదని స్పష్టం చేసింది. గతంలో సీఎం చంద్రబాబు సే నో..టు ప్లాస్టిక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ఏపీలోని ముఖ్య నగరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్నది. అయితే ఈ కార్యక్రమం పూర్తిగా కార్యరూపం దాల్చకపో వడంతో సే నో..టు ప్లాస్టిక్ అనేది కేవలం నినాదంగానే మిగిలిపోయింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించాలన్న ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. కాగా, ఏపీ సచివాలయంలో ప్లాస్టిక్ బాటిళ్లను నిషేధిస్తూ.. తీసుకున్న నిర్ణయం చూస్తుంటే మరోసారి ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తా: సీఎం చంద్రబాబు



**కడప:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు చంద్రబాబు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని నిలదీశారు సీఎం చంద్రబాబు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు ఇవాళ(శుక్రవారం ఆగస్టు 1) పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబో తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, బంగారు మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు

# దేశం విడిచి ఎక్కడికీ పారిపోను బెయిల్ ఇవ్వండి
# ఏసీబీ కోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి రిక్వెస్ట్



**అమరావతి:** నేను ఎలాంటి స్కామ్ చేయలేదు.. ఏపీ లిక్కర్ స్కామ్ అనేది అక్రమ కేసు అని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని.. బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టును విజ్ఞప్తి చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ సందర్భంగా ' నేను మూడుసార్లు ఎంపీగా పనిచేశా.. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్నాను.. నేను ఎలాంటి స్కాం చేయలేదు.' అని ఎంపీ మిథున్ రెడ్డి ఏసీబీ కోర్టు ముందు తెలిపారు. ఇది అక్రమ కేసు అని పేర్కొన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కాగా, ఏపీ లిక్కర్ స్కాంలో ఇప్పటివరకు 12 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి రిమాండ్ నేటితో ముగియడంతో విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన న్యాయస్థానం.. నిందితుల రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించింది. ఈ నెల 13వ తేదీ వరకు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపింది. ఇదిలా ఉంటే వైసీపీ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 19వ తేదీన ఆయనను విజయవాడలోని కార్యాలయంలో దాదాపు ఏడు గంటల పాటు సిట్ అధికారులు విచారణ జరిపారు. అనంతరం రాత్రి సమయంలో ఆయన్ను అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. అప్పుడు ఆగస్టు 1 దాకా రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ రిమాండ్‌ను 13వ తేదీ దాకా పొడిగించింది.

# ఫామ్‌హౌస్ అందులో దొరికిన రూ.11కోట్లతో నాకు సంబంధం
# లేదు ఏసీబీ కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న రాజ్ కేసిరెడ్డి



**హైదరాబాద్ :** ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి తెలిపారు. ఎక్కడో దొరికిన డబ్బును లిక్కర్ డబ్బులని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముందు రాజ్ కేసిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్ల డబ్బు గురించి రాజ్ కేసిరెడ్డి వివరించారు. ఎక్కడ డబ్బులు దొరికినా అవి లిక్కర్ డబ్బులేనని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సిట్ అధికారులు కావాలనే ఆ డబ్బు తనదేనని అబద్ధం చెబుతున్నారని తెలిపారు. 2024 జూన్‌లో ఆ డబ్బును వరుణ్‌కు ఇచ్చినట్లు సిట్ అధికారులు చెబుతున్నారని తెలిపారు. నా చేత్తో నేనే ఆ డబ్బును ఇచ్చానని చెబుతున్నారని.. ఆ డబ్బులపై వేలిముద్రలను చెక్ చేయాలని కోరారు. ఆ నోట్లు ఆర్బీఐ ఎప్పుడు ముద్రించిందో తనిఖీ చేయాలన్నారు. ఆ నోట్లపై నంబర్లను రికార్డు చేయాలని కోరారు. తాను పుట్టకముందు ఉన్న ఆస్తులను కూడా తన బినామీలుగా చూపిస్తున్నారని రాజ్ కేసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన వయస్సు 43 ఏళ్లు అని.. కానీ45 ఏళ్ల కిందటి ఫామ్ హౌస్‌కు తాను బినామీ అని చూపిస్తున్నారని అన్నారు. నేను పుట్టకముందే నాకు బినామీ ఆస్తులుంటాయా ? అని ప్రశ్నించారు. ఏళ్ల కిందట వారసత్వంగా వచ్చిన ఆస్తులను కూడా అటాచ్ చేశారని తెలిపారు. వారసత్వ ఆస్తులను కూడా లిక్కర్ డబ్బులతో కొన్నట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. తన బెయిల్‌ను అడ్డుకోవడానికి అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. రాజ్ కేసిరెడ్డి వాంగ్మూలం విన్న ఏసీబీ న్యాయమూర్తి.. సీజ్ చేసిన డబ్బులను ఫొటోగ్రాఫ్ తీయాలని ఆదేశించారు. అనంతరం నిందితుల రిమాండ్‌ను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తొందరలోనే జైలుకెళ్లాలి సూట్‌కేసు రెడీ
# చేస్కో జగన్‌కు పరిటాల సునీత కౌంటర్



**నెల్లూరు :** నెల్లూరులో పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపడ్డారు. చంద్రబాబు బావిలో దూకడం కాదు.. నువ్వు నీళ్లు లేని బావిలో పడ్డా.. నువ్వు చేసిన పాపాలు పోవంటూ విమర్శించారు. నువ్వు చేసిన అక్రమాలకు తొందరలోనే జైలుకు వెళ్లాల్సి ఉంటుంది.. సూట్‌కేసు రెడీ చేసుకో అంటూ సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం.. సీఎం చంద్రబాబు మీద జగన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ప్రకాశ్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తొస్తున్నారని విమర్శించారు. మండలం పాపంపేట పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ ఆయన చనిపోయి ఇరవై ఏండ్లు అవుతుందని.. ఇంకా ఆయనంటే మీకు భయం పోలేదా అని ఎద్దేవా చేశారు. పరిటాల రవి పేరు ఉచ్ఛరించకుండా ప్రకాశ్ రెడ్డి సమావేశాలే ఉండటం లేదని విమర్శించారు. పరిటాల రవి హత్యలు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఎందుకు నిరూపి ంచలేకపోయావని ప్రకాశ్ రెడ్డిని సునీత ప్రశ్నించారు. నిత్యం ఇలాంటి అబద్ధాలతో కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడుతున్నావని మండిపడ్డారు. చిన్న కేసు ఉంటేనే అడ్రస్ లేకుండా పోతావు.. నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడతావమని మండిపడ్డారు. ఈ 45 రోజులు ఎక్కడ దాక్కున్నావని నిలదీశారు. పరిటాలరవి కుటుంబం మరోసారిమాట్లాడి హెచ్చరించారు

# సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం





**మహబూబా జిల్లా తొర్రూరు ఆగస్టు 01 (తెలుగు జనశక్తి)** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అన్నారు. స్థానికులు నడిగడ్డ యాదగిరి 3వ వర్ధంతి సందర్భంగా శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం డివిజన్ కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. షుగర్, బిపి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని పరీక్షించి మందులు అందజేశారు. ఈ సమావేశంలో శైలజ మాట్లాడుతూ సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకై హెల్త్ క్యాంపులు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. శివ యాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు. తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ వెల్తూరి నగేష్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జలగం శ్రీనివాస్, మెగా ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాషా, ప్రతినిధులు పల్లెర్ల రమేష్ వడ్లూరి రజినీకాంత్, కొండ్లే ఉమేష్, గట్ల సతీష్ , జక్కుల శంకర్, మహేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ సన్మాన మహోత్సవం
# పోచారం శ్రీనివాస్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా బాన్సువాడ తెలుగు జనశక్తి ఆగస్టు 1** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి వ్యక్తిగత సహాయకులు పాతూరి లక్ష్మా రెడ్డి పదవీవిరమణ సన్మాన మహోత్సవం పోచారం ముఖ్య అతిథిగా వైభవంగా జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పోచారం శంభు రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ఎన్ యు డి ఎ ఛైర్మెన్ శ్రీ కేశ వేణు జెడ్పి సీఈవో సాయ గౌడ్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులునిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల పంచాయతీ అధికారిగా పదవి విరమణ చేశారు. ఈసందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బి ఎల్ ఎన్ గార్డెన్స్ లో బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై లక్ష్మా రెడ్డి దంపతులను పూలమాల, నూతన వస్త్రాలు, శాలువ, మెమంటోలతో ఘనంగా సత్కరించారు.

# నూతన ఏపీఎంగా మెట్టు సువర్ణ

**సిరికొండ మండలంలో నూతన ఏపీఎంగా మెట్టు సువర్ణ**



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( తెలుగు జనశక్తి ) ఆగస్టు 1** సిరికొండ మండలంలో నూతనంగా ఏపీఎంగా మెట్టు సువర్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ఇప్పుడు కమ్మరపల్లికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇందలవాయి నుండి సిరికొండ మండలానికి ఏపీఎంగా మెట్టు సువర్ణ శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు. తర్వాత సిబ్బందికి ప్రాజెక్టు గురించి, ప్రభుత్వం చేపడుతున్న అన్ని పనుల పైన తెలియజేశారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియ చేశారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న
# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి జిల్లా లింగంపేట్ తెలుగు జనశక్తి ఆగస్టు 1** లింగంపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు భారీ బైక్ ర్యాలీ తో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం సందర్భంగా నల్లమడుగు ఎక్స్ రోడ్ నుండి లింగంపేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ఘన స్వాగతం పలికారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో భారీ గజమాలతో ఎమ్మెల్యేకి స్వాగతం తెలిపారు అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మదన్మోహన్ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఎన్నో దేశాలు తిరిగి ఎంత సంపాదించినా దొరకని సంతోషం ఈరోజు లింగంపేట కేంద్రంలో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజు అని అన్నారు నేను ఎప్పటికీ ఎమ్మెల్యే కాదని ప్రజల మనిషిని మాత్రమేనని తాను గెలిచినప్పటి నుంచి ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నాను అని రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి అధిక నిధులు తెస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నానని నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలను ఎప్పటికీ మర్చిపోను అని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు మండల కేంద్రంలో మోసిన్ బాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం కార్యకర్తలకు భోజన వసతి కల్పించిన నాయకులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, టీపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్, సాయిరాం యాదవ్ (గోకుల్) , రవి గౌడ్, మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వివిధ కమిటీల అధ్యక్షులు సీనియర్ వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

జనశక్తి
TELUGU JANASAKTHI
RNI NO: TEL TEL/2024/89275
శనివారం, ఆగస్టు 02, 2025

# మోహన్ బాబుకు సుప్రీంలో భారీ ఊరట



ప్రముఖ సినిమా నటుడు, నిర్మాత, శ్రీ విద్యానికేతన్ సంస్థల వ్యవస్థాపకుడు మంచు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. 2019లో ఆయన ఎన్నికల కోడును ఉల్లంఘించారంటూ ఏపీ పోలీసులు ఆయనపై నమోదైన చేసిన కేసును సుప్రీం కోర్టు గురువారం కొట్టివేసింది. తన విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్. మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తిరుపతి-మదనపల్లె జాతీయ రహదారిపై విద్యార్థులతో పాటు మంచు కుటుంబం ధర్నాకు దిగింది. అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఆయనతో పాటు కుమారులు విష్ణు, మనోజ్, మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే 2021లో పోలీసులు చార్జిషీట్‌ను దాఖలు చేయగా దానిని కొట్టేయాలని కోరుతూ మోహన్ బాబు సుప్రీంను ఆశ్రయించగా జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం నిరాకరించింది. విచారణకు రావాలని స్పష్టం చేసింది. అయితే అదే సమయంలో తిరుపతి మెజిస్ట్రేట్ కోర్ట్‌లో విచారణకు వెళ్లకుండా మినహాయింపు ఇవ్వాలని మోహన్ బాబు తరపు న్యాయవాది సుప్రీంలో కోరగా దానికి కూడా నాడు ధర్మాసనం అంగీకరించక పోగా తప్పక విచారణకు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. కాగా ఇన్నాళ్లకు ఇప్పుడు ఆ ప్రోసీడింగ్స్ అన్నింటినీ కొట్టివేస్తున్నట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. దీంతో మోహన్‌బాబు కు భారీ ఉపశమనం లభించినట్లైంది.

# అమ్మాయి మనసు గెలిచేందుకు




నారా రోహిత్ కథానాయకుడిగా రూపొందుతున్న రొమాంటిక్ ఎంటైర్టైనర్ 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాజేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ప్లీజ్ మేమ్..' అంటూ సాగే ఈ పాటను శ్రీహర్ష ఈమని రాయగా, లియోన్ జేమ్స్ స్వరపరిచారు. అర్జున్ చాందీ, దీపక్ బ్లూ, అరవింద్ శ్రీనివాస్, సాయిశరణ్, రేష్మా శ్యామ్, హరిప్రియా, లవితా లోబో కలిసి ఈ పాటను ఆలపించారు. కథానాయిక శ్రీదేవిని ఇంప్రెస్ చేసేందుకు హీరో తన ఫ్రెండ్స్‌తో కలిసి చేసే ప్రయత్నమే ఈ పాట. విశ్వరఘు కొరియోగ్రఫీ ఈ పాటకు హైలైట్. వృతి వాఘాని మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేశ్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూపలక్ష్మి, సునైనా, రఘుబాబు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ప్రదీప్ ఎం.వర్మ, నిర్మాణం: సందీప్ పిక్చర్ ప్యాలెస్.

# రేపిస్ట్టులు, మర్డర్ చేసిన వాళ్లు సమాజంలో బతకొచ్చు కాని




సినీ నటి, సామాజిక కార్యకర్త రేణూ దేశాయ్ తరచుగా సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. పర్యావరణ పరిరక్షణ, మూగ జీవాల సంరక్షణ, హిందూ ధర్మం వంటి ఎన్నో విషయాల్లో ఆమె చురుకుగా స్పందిస్తూ ఉంటారు. పెట్ లవర్‌గా ఆమె చేసే సేవా కార్యక్రమాలకు ఇప్పటికే ఎంతో మంది అభిమానులున్నారు. తన కూతురు ఆద్య పేరుతో ఓ పెట్ షెల్టర్ హోం కూడా ప్రారంభించారు. అయితే తాజాగా రేణూ దేశాయ్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో కుక్కపై జరిగిన దుర్మార్గాన్ని గుర్తు చేస్తూ తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఒక కుక్క మనిషిని కరిచిందని, ఏ పాపం చేయని వీధి కుక్కల్ని అన్నింటిని చంపేయడం ఎంత న్యాయం? అదే సమాజంలో రేపిస్టులు, మర్డర్లు చేసినవాళ్లు మాత్రం మన చుట్టూ స్వేచ్ఛగా తిరుగుతున్నారు!" అంటూ ఆమె ప్రశ్నించారు. రేణూ పోస్ట్‌కి కొందరు సపోర్ట్ అందిస్తుండగా, మరి కొందరు మాత్రం మనుషులు, కుక్కలు ఒకటేనా అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే రేణూ పోస్ట్ మాత్రం కొందరిని ఆలోజింపజేస్తుంది. కాగా, రేణూ దేశాయ్ గాయపడిన పశుపక్షుల చికిత్స కోసం స్వంత డబ్బుతో పాటు విరాళాలు సేకరించిన డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం . మూగ జీవాల హక్కులను గౌరవించాలని,ఆవేదనను వ్యక్తం చేశారు.ఒక వాటిని హింసించడం నేరమేనని ఆమె తరచూ చెబుతుంటారు.పశు పక్షాదులు కూడా ఈ భూమిపై బతకాల్సిన హక్కు ఉంది అనే సందేశాన్ని సమాజానికి చాటి చెప్పే ప్రయత్నం ఆమె చేస్తున్నది. ప్రస్తుతం రేణూ తన కూతురు ఆద్యతో కలిసి విదేశీ వెకేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో 'రైతు' అనే ప్రాజెక్ట్ పై తీవ్రంగా కృషి చేసిన, అది ఇప్పటివరకు పట్టాలెక్కలేదు. అంతేగాక 'ఆద్య' అనే వెబ్‌సిరీస్ మొదలు పెట్టగా, ఆ ప్రాజెక్ట్ మధ్యలోనే ఆగిపోయిందని సమాచారం. ప్రస్తుతం బుల్లితెర షోలలోనూ ఆమె పెద్దగా కనిపించడం లేదు. రేణూ త్వరలోనే రెండో పెళ్లి చేసుకోనున్నట్టు తెలుస్తుంది.

# యూట్యూబ్‌లోకి వచ్చేసిన ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్'




బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్‌లో ఈ సినిమా ప్రస్తుతం పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీవింగ్ అవుతుంది. కేవలం రూ.100లకే ఈ సినిమాను ఫ్యామిలీ మొత్తం కలిసి చూడవచ్చని చిత్రబృందం వెల్లడించింది.సాధారణంగా సినిమాలు థియేట్రికల్ రన్ తర్వాత నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ వంటి మేజర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో విడుదలవుతున్న విషయం తెలిసిందే. అయితే, ఆమిర్ ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టి, నేరుగా అందరికి అందుబాటులో ఉన్న ఓటీటీ వేదిక యూట్యూబ్‌లో సినిమాను విడుదల చేశాడు. అయితే ఈ వినూత్న విధానం ప్రేక్షకులకు ఎంతవరకు చేరువవుతుందో వేచి చూడాలి. ఎందుకంటే యూట్యూబ్ కూడా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అవ్వడం వలన.. పెద్ద తేడా ఏమి ఉండదని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు వచ్చిన పలు హాలీవుడ్ సినిమాలు కూడా ఇలాగే యూట్యూబ్‌లో విడుదల చేశాయని సినీ వర్గాలు అంటున్నాయి.ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో మంచి కలెక్షన్లు రాబట్టింది.


# ఏంటి కింగ్‌డమ్ 2 కూడా ఉంటుందా

## ఇందులో పెద్ద హీరో అంటూ నిర్మాత హింట్



విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ ప్రధాన పాత్రలలో గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం కింగ్‌డమ్. భారీ అంచనాల మధ్య జులై 31న విడుదల కానున్న ఈ చిత్రం జులై 31న థియేటర్స్ లో రిలీజయి సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది. కొన్నాళ్లుగా సరైన సక్సెస్ లేక ఇబ్బందులు పడ్డ విజయ్ దేవరకొండకి ఈ చిత్రం కొంత ఉపశమనం కలిగించింది. ఇప్పుడు కింగ్డమ్ ఊహించని ఓపెనింగ్స్‌తో థియేటర్లలో రచ్చ చేస్తుంది. విడుదలైన తొలి రోజే సినిమా మంచి వసూళ్లు సాధించడంతో టీమ్ ఆనందోత్సాహాలతో వెంటనే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ప్రేక్షకులతో తమ సంతోషాన్ని పంచుకుంది. ఈ కార్యక్రమంలో నిర్మాత నాగవంశీ, హీరో విజయ్ దేవరకొండ, సత్యదేవ్, వెంకటేష్ పాల్గొన్నారు.తెలంగాణలో భారీ ఫాలోయింగ్ ఉన్న విజయ్ దేవరకొండ ఈసారి సీడెడ్‌లో సూపర్ ఫాంలో కనిపించాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదటి రోజే సుమారు 50 శాతం రికవరీ సాధించిందని, ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వచ్చిందని వివరించారు. గురువారం విడుదలైన సినిమా ఫలితంపై కొంత టెన్షన్‌గా ఉన్న విజయ్ దేవరకొండ, "ప్రొడ్యూసర్ నన్ను నమ్మాడు. ఆ నమ్మకాన్ని చూసి మాటలు రావడం లేదు" అంటూ తన భావోద్వేగాన్ని వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా "కింగ్డమ్ 2" గురించి కూడా క్లూస్ ఇచ్చారు. త్వరలోనే సీక్వెల్ ఉంటుందని, అయితే అది విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఉన్న కమిట్‌మెంట్స్ పూర్తైన తరువాతే ప్లాన్ చేస్తామని చెప్పారు. మొదటి పార్ట్ క్లైమాక్స్‌లో చూపించిన సేతు అనే పాత్రను ఓ స్టార్ హీరో చేయనున్నారని, ఆ విషయంలో పెద్ద సర్ప్రైజ్ ఉందని నాగవంశీ తెలిపారు. మొదటి భాగంలో తక్కువ ప్రాధాన్యం కలిగిన భాగ్యశ్రీ బోర్సే పాత్రకు సీక్వెల్‌లో ఎక్కువ స్కోప్ ఉండబోతుందని చెప్పారు. ఈ కామెంట్స్‌తో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పటికే ఆ హీరో ఎవరనే దానిపై చర్చలు కూడా మొదలయ్యాయి. ప్రస్తుతం విజయ్ దేవరకొండ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో ఒక పీరియాడిక్ డ్రామా చేస్తున్నాడు. ఆ సినిమాలో పాత్ర కోసమే ఆయన ప్రత్యేకంగా మీసం పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతుండగా, సమాంతరంగా దిల్ రాజు నిర్మించే "రౌడీ జనార్ధన్" అనే మరో సినిమా కూడా మొదలవుతుంది. దీనికి "రాజావారు రాణి గారు" కోలా దర్శకత్వం వహించనున్నాడు.

# నా కూతురికి మెంటల్ డిజార్డర్



టాలీవుడ్ నటి కల్పిక గణేష్ ఇటీవల వరుస వివాదాలతో వార్తలలో నిలుస్తున్న విషయం తెలిసిందే. 'జులాయి', 'సీతమ్మ వాకిట్లో సిరి మల్లె చెట్టు', 'యశోద', 'హిట్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇటీవల తరచూ వివాదాస్పద ఘటనలతో హాట్ టాపిక్ అవుతుంది. గతంలో హైదరాబాద్‌లోని ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తనపై పెద్ద హంగామా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడ పబ్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు, పోలీసుల ఎదుటే బూతులు తిడుతూ రెచ్చిపోయిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ ఘటనపై పోలీసులు ఆమెపై కేసు కూడా నమోదు చేశారు.రీసెంట్ గా, నగర శివారులోని ఓ రిసార్ట్‌లో కూడా కల్పిక నానా హంగామా సృష్టించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించి, వారిపై బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది. ఎందుకు ఆమె ఇలా ప్రవర్తించిందో అర్థంకాక, అక్కడున్నవారు ఆశ్చర్యపోయారు. సిగరెట్ అడిగితే పట్టించుకోలేదని, ప్రశాంతత కోసం అక్కడికి వెళ్లినా ప్రశాంతత దక్కలేదని ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు షేర్ చేస్తూ గట్టిగా స్పందించింది. అయితే నెటిజన్లు ఆమె ప్రవర్తనపై తీవ్రంగా స్పందించారు. "నీకు మానసిక వైద్యం అవసరం" అంటూ కామెంట్లు చేశారు. ఇదే తరుణంలో కల్పిక గణేష్ తండ్రి సంఘవార్ గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.తన కుమార్తె మానసిక సమస్యతో బాధపడుతోందని, గతంలో రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించినా అక్కడ ఉండకుండా తిరిగి వచ్చిందని ఫిర్యాదులో తెలిపారు. ఆమె ఇప్పుడు కుటుంబానికి, సమాజానికి హానికరంగా మారిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, కల్పిక గత రెండు సంవత్సరాలుగా మెడిసిన్ తీసుకోవడం మానేయడంతో డిప్రెషన్‌కి లోనైందని, ఇంట్లో తరచూ గొడవలు సృష్టిస్తున్నదని ఆయన తెలిపారు. ఆమెను మళ్లీ రిహాబిలిటేషన్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదుతో కల్పిక పరిస్థితిపై నెటిజన్లలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఆమె ప్రవర్తన చూస్తే మానసిక స్థితి క్షీణించినట్టు కనిపిస్తోందని, తక్షణమే వైద్య సహాయం అవసరమని వారు సూచిస్తున్నారు.

# బిగ్ బాస్ కొత్త సీజన్‌కి టైం ఫిక్స్ ప్రోమోతో క్లారిటీ ఇచ్చేసారుగా




బుల్లితెర ప్రేక్షకుల అభిమాన షో బిగ్‌బాస్ మరోసారి తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. తెలుగు సహా హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ పాపులర్ రియాలిటీ షో త్వరలోనే కొత్త సీజన్‌తో ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా భాషలకి సంబంధించిన ప్రోమోలు, గ్లింప్స్ విడుదల కాగా, పార్టిసిపెంట్ పేర్లు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ నేపథ్యంలో బిగ్‌బాస్ హిందీ సీజన్ 19 ప్రీమియర్‌కు తేదీ లాక్ అయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ జియో హాట్‌స్టార్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే 18 సీజన్లు విజయవంతంగా పూర్తిచేసిన బిగ్‌బాస్ హిందీ వెర్షన్‌కు మంచి క్రేజ్ ఉంది. 19వ సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈసారి కూడా షోను బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హోస్ట్ చేయనున్నారు. తాజాగా విడుదలైన ప్రోమోలో సల్మాన్ ఖాన్ ఒక రాజకీయ నాయకుడి గెటప్‌లో కనిపిస్తూ, "ఈసారి ఇది హౌస్‌మేట్స్ ప్రభుత్వం" అంటూ కొత్త థీమ్‌కి హింట్ ఇచ్చారు. ఈ ప్రోమోతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. బిగ్‌బాస్ 19 ఈసారి ఆగస్టు 24న గ్రాండ్ ప్రీమియర్‌తో ప్రారంభం కానుంది. గత సీజన్లతో పోలిస్తే ఈసారి ఓ పెద్ద ప్రయోగం చేయబోతున్నారు. గత ఏడాది షోని మూడున్నర నెలలు నడిపించగా, ఈసారి మాత్రం మొత్తం ఐదున్నర నెలల పాటు షో సాగనుందని సమాచారం.వివిధ రంగాల ప్రముఖులు బిగ్ బాస్ హౌస్‌లో ఎంటర్ అయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో హౌస్‌మేట్స్ ఎవరవుతారన్న ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. బిగ్‌బాస్ 19 షో జియో హాట్‌స్టార్‌లో డిజిటల్‌గా, కలర్స్ ఛానెల్ ద్వారా టీవీలో ప్రసారం కానుంది. ఈ సారి షోలో వచ్చే ట్విస్టులు, టాస్కులు, డ్రామా ఎలా ఉంటాయో తెలుసుకోవడానికి ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు సెప్టెంబర్‌లో తెలుగు బిగ్ బాస్ మొదలు కానుంది. ఈ షోకి నాగార్జున హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్‌లో సామాన్యులకి కూడా చాన్స్ ఇస్తుండడంతో షోపై ఆసక్తి నెలకొంది.

Printed published and owned by Lande Bhasker printed at Karuna Sree Publications H.no. 3-135/24 Chityal village tadwai mandal district kamareddy Telangana from H.no. 3-135/24 Chityal village Tadwai mandal district Kamareddy Telangana Editor Lande Bhasker
RNI no : TELTEL/2024/89275 phone no :9542559271 Email ID:bhaskerlande20@gmail.com